నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 22, జూన్ 2024 పేజీలు: 04



# ఉపాధ్యాయుల సాక్షిగా గురుకుల విద్యార్థుల వెట్టిచాకిరీ?

## స్వీపర్ పని విద్యార్థులు చేస్తున్నారు..

### పర్యవేక్షణ లోపమా..? ప్రిన్సిపల్ నిర్లక్ష్యమా?

గురుకుల హాస్టల్‌పై 3రోజులుగా వరుస కథనాలు..

'జాయింట్ సెక్రటరీ వచ్చినా.. తీరు మారలే' కథనానికి స్పందన..

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ జూన్ 21:

తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలంటే అందులో నాణ్యమైన విద్యతో పాటు క్రీడారంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకునే విధంగా గురుకులాలు మారాయి. అలాంటిది నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలలో నేటి ఫోకస్ న్యూస్ గత మూడు రోజుల నుండి వరుస కథనాలు ప్రచురితం కావడం జరుగుతుంది. బుధవారం తెలంగాణ గురుకులం జాయింట్ సెక్రటరీ కంభపాటి శారద ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. రాష్ట్రంలో మిగతా 2లో..





# మసక మసక చీకటిలో మట్టి మాఫియా

- నిర్లక్షపు వైఖరిలో అధికారులు..
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..

కుక్కడం, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 21:

మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామ చెరువులోని మట్టిని రాత్రికి రాత్రే ఏదేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారు. గంద్రవానిగూడెం గ్రామ సమీపంలో టీ.యస్ 05 ఇ.జెడ్ 0096 నంబర్ గల జే.సి.బీ మరియు పది ట్రాక్టర్ల సహాయంతో అడ్డు అదుపు లేకుండా గత మూడు రోజులుగా ఇష్టనుసరంగా మట్టి తరలిస్తు డబ్బు సొమ్ము చేసుకుంటున్న జేసీబి ఓనరు. చూసి చూడనట్టు మిగతా 2లో..

# వనపర్తి జిల్లా ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా..

- అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్తులను లాగేసి ప్రజలకు పంచుతాం..
- ఎమ్మెల్యే మేఘారెడ్డికి అండగా నిలుస్తా..
- విజయోత్సవ ర్యాలీలో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) :

వనపర్తి జిల్లా ప్రజలకు తాను ఎల్లప్పుడూ సేవకుడిగా పనిచేస్తానని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. ఎంపీగా ఎన్నికైన తర్వాత శుక్రవారం తొలిసారి జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనను ఎమ్మెల్యే మేఘారెడ్డి తో పాటు పార్టీ శ్రేణులు మర్రికుంట దగ్గర భారీ గజమాల వేసి ఘన స్వాగతం అక్కడి నుండి బైక్ ర్యాలీ ద్వారా దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ కు వచ్చే క్రమంలో దారి పొడవునా పట్టణ వాసులకు వారు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టి వశం చేసుకున్న నాయకుల నుంచి న్యాయబద్ధంగా గుంజేసి ప్రజలకు పంచి పెడతామని చెప్పారు. ఎన్నికల సమయంలో వనపర్తి మిగతా 2లో..





## వనపర్తి జిల్లా ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా..

(మొదటిపేజీ తరువాయి..)


నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చేసిన హామీలను తూచా తప్పకుండా స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటై తమను ఓడించేందుకు కుటిల ప్రయత్నాలు చేసినప్పటికీ వారి ప్రయత్నాలు బెడిసి కొట్టి లక్ష మెజారిటీతో గెలిచానని చెప్పారు. పెబ్బేరులో దేవుని మాన్యాలు కబ్జా చేసిన వారికి తగిన శిక్ష పడుతుందని అన్నారు. వనపర్తికి రైల్వే లైన్, రింగు రోడ్డు వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పేరిట దోచుకున్న వారిని వదిలిపెట్టేదే లేదని న్యాయబద్ధంగా కొట్లాడి జైలుకు పంపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, ఎంపీపీ కిచ్చారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు బ్రహ్మం చారి, వెంకటేష్, జయసుధ మధు గౌడ్, యాదయ్య, విభూది నారాయణ, నందిమల్ల భువనేశ్వరి శ్యాం కుమార్, ఎల్ఐసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ యోగా ప్రదర్శన

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్-జూన్ 21:**

అచ్చంపేట పట్టణంలోని జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ లో అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వై హేలరాజు ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు వినోద్ మరియు నరేష్ మరియు పాఠశాల విద్యార్థులతో యోగా ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థులతో యోగా అనే ఆంగ్ల అక్షర క్రమంలో కూర్చొని యోగ ప్రదర్శనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# మసక మసక చీకటిలో మట్టి మాఫియా




(మొదటిపేజీ తరువాయి..)

వ్యవహరిస్తున్న అధికారులు. సారావంతమైన నల్ల మట్టిని ఇండ్ల స్థలాలకు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా నల్ల మట్టి తరలించిన తర్వాత చెరువులో నీటి నిలువ భవిష్యత్తు కాలంలో చెరువులోని వర్షపు నీరు నిలవదని. చెరువు కట్ట తెగే విధంగా చెరువు కట్టకి ఆనుకొని జె.సి.బి.ల సహాయం తో మట్టితోడుతున్నారు. రాబోవు వర్షాకాలంలో భారీగా వర్షాలు పడినట్లయితే చెరువు కట్ట తెగే ప్రమాదం ఉందని దీనిపై అధికారులు ఇకనైనా అధికారులు స్పందించకపోతే చెరువు అనే ఆనవాలు లేకుండా పోతాయని ప్రజలు అంటున్నారు. ఇలాంటి అనుమతి లేకుండా మట్టి తోలే వారి పై కఠిన చర్యలు తీసుకోగలరని అధికారులను వేడుకుంటున్నారు.



# ఉపాధ్యాయుల సాక్షిగా గురుకుల విద్యార్థుల వెట్టిచాకిరి?







(మొదటిపేజీ తరువాయి..)

ఇలాంటి దుర్భరంగా ఎక్కడ కూడా చూడలేదని, తక్షణమే హాస్టర్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థుల కు అన్ని విధాలుగా మెరుగైన సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని ప్రిన్సిపాల్ రాములకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సెక్రటరీ గురుకుల హాస్టల్ కు వచ్చి విజిట్ చేసి మూడు రోజులు కావాల్సిన పరిశుభ్రంగా ఉంచడంలో సంబంధిత ప్రిన్సిపాల్ పర్యవేక్షణ పూర్తిగా కరువైందని విద్యార్థులకు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వరుస కథనాలతో స్పందన రావడం జరిగింది వాస్తవమే కానీ.. ఉపాధ్యాయుల సాక్షిగా విద్యార్థుల చేత డార్మెంటరీని విద్యార్థుల చేత చీపురులతో శుభ్రం చేయించడం దృశ్యాలను శుక్రవారం నేటి ఫోకస్ న్యూస్ వెలుగులోకి తీసుకొచ్చింది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు దగ్గరుండి వెట్టి చాకిరి చేయించడం పై పలువురు విమర్శిస్తున్నారు. ఓ పక్క స్వీపర్లు ఉన్న మరోపక్క చదువుకునే విద్యార్థులతో గదులను శుభ్రం చేయించడం దుర్మార్గమైన పని అని విద్యార్థుల తల్లిదండ్రులు క్షేత్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ గురుకులం తీరు మారాలంటే సంబంధిత జిల్లా, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన ఉద్యమ నేత

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 21:**

తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన ఉద్యమ నేత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఈ రోజు మిర్యాలగూడ పట్టణం, రెడ్డికాలనీలోని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ మార్కెట్ కమిటీ



చైర్మన్ ధనవత్ చిట్టిబాబు నాయక్, బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పట్టణ అద్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ నాయకులతో కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు తలకోన శ్రీధర్ రెడ్డి, పశ్య శ్రీనివాస్ రెడ్డి, పునాటి లక్ష్మీ నారాయణ, గుడిసె దుర్గా ప్రసాద్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, పందిరి వేణు, పట్టాభి, సీనియర్ నాయకులు ఖాజా, మొయినుద్దీన్, పట్టణ యువజన విభాగ అద్యక్షులు ఎర్రమళ్ళ దినేష్, పట్టణ బీ.ఆర్.ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి షోయబ్, బంటు దుర్గయ్య, ఐలెని రామకృష్ణ, చందు యాదవ్, కనకయ్య, చోటు, నాగుల్ బాబా, భిక్షం, నాగయ్య, జి.డి.ఆర్ జానీ, దోనేటి సైదులు, అరుణ్, రవి నాయక్, రవీందర్ నాయక్, అలుగుబెల్లి వెంకట్, విశ్వబ్రాహ్మణ సంఘ మండల అద్యక్షులు శిరసనగండ్ల ఈశ్వరా చారి, సక్రమ్ నాయక్, గౌస్, జంజీరాల నాగరాజు, నేరెళ్ళ శివ, గౌతం, బాలే షహీద్, సైదులు, తండు మహేష్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

- బోయిన్‌పల్లిలో ఘనంగా జయశంకర్ వర్ధంతి వేడుకలు
- ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 21:**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి ఎంతో గొప్పదని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకుడు, టి.ఎన్. శ్రీనివాస్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని బోయిన్ పల్లిలోని జయ నగర్ కూడలిలో ఉన్న జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి.ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో ప్రొఫెసర్ జయశంకర్ చూపిన పోరాట స్ఫూర్తి అభినందనీయమని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ చూపిన బాటలో నడుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్ళే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టింక్ గౌడు, ఓం ప్రకాష్ యాదవ్, అజయ్ యాదవ్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం

- కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక వైద్య కేంద్రం ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జూన్ 21:**

అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి క్రింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులకు సూచించారు. శుక్రవారం కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి పనులపై అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులతో కొండారెడ్డిపల్లి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నివాసంలో అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల విస్తరణ, రోడ్ల బలోపేతంకు సంబంధించి పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గృహ జ్యోతి పథకం కింద దారిద్ర రేఖకు దిగువనున్న పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే దిశగా పనిచేయాలని తెలిపారు. మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్ల పనుల నిమిత్తం అవసరమైన నిధుల ప్రతిపాదన పంపాలని అధికారులకు తెలిపారు. నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై, అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొండారెడ్డి పల్లి గ్రామంలో పశువైద్యశాల, బీసీ కమ్యూనిటీ హాల్, గ్రంథాలయ భవనం, గ్రామ పంచాయతీ భవనం ఆధునికరణ, ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి, మహిళ సంఘాల భవన నవీకరణ మరమ్మత్తులు, గ్రామంలో అధునాతన ఎల్ఈడి వీధి దీపాలు, రోడ్డు వెంట



పాదాచారుల ఫుట్పాత్ల నిర్మాణం, నూతన బస్టాండ్ నిర్మాణం, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు, రైతు వేదిక ఆధునికరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిసి రోడ్ల నిర్మాణం, పాలసీతలీకరణ కేంద్రం, వంగూరు నుంచి జూపల్లి వరకు నూతన బీటీ రోడ్డు, కొండారెడ్డిపల్లి పాఠశాల నుండి 765 జాతీయ రహదారి వరకు బీటీ రోడ్, కొండారెడ్డిపల్లి నుండి జంగారెడ్డిపల్లి వరకు రోడ్ల నిర్మాణం, వంగూరు మండల అధికారుల కార్యాలయ కాంప్లెక్స్ నూతన భవనం, కొండారెడ్డిపల్లి గ్రామం నుండి కెనాల్ వరకు11 కె.వి విద్యుత్ వైర్లను మార్చడం, నూతన 100 కె.వి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాట్లు, గ్రామంలో గృహాల మంజూరుకై అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం, కెనాల్ మరమత్తు పనులు, వ్యవసాయ ఉత్పత్తులకు కావలసిన గోడౌన్ నిర్మాణం, కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపట్టాల్సిన వివిధ శాఖల ద్వారా నిర్మాణాలకు కావలసిన ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి, జడ్పిటిసి కేవీయన్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జీవి రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ జూన్ 21:**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. జూన్ 21న అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు యోగా పాటిస్తూ, ధ్యానం చేస్తూ ఏకాగ్రత తో ఉండడం జరిగింది. యోగా చేయడంతో పాటు జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందన్నారు. అచ్చంపేట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అచ్చంపేట ఎంపీడీవో కార్యాలయం నందు, మన్ననూరు గ్రామంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి.టి.జి స్కూల్ నందు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల తో యోగ ప్రాధాన్యతులపై అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల యోగా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ దమయంతి, ఏ సి డి పి ఓ, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, కేతేపల్లి వెంకటేష్, కోట భాస్కర్, ఇందిరమ్మ, ఉదయ్ కుమార్, స్వప్న, మాధవి, సరిత, ప్రణీత, ఐసిఐసిఐ ఫౌండేషన్ డెవలప్మెంట్ అధికారి లింగస్వామి, కమ్యూనిటీ పేసిలిటేటర్ గంధం మంతయ్య, పిటిసి ప్రిన్సిపాల్ నిమ్మల పద్మావతి, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.











# యోగాతో ఆయుష్షు పెరుగుతుంది

- ఆధ్యాత్మిక, శరీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒక అద్భుతమైన సాధనం యోగ
- ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:

యోగా దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మరియు చిల్కానగర్ లోని ఏర్పాటు చేసిన యోగా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక శరీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుతమైన సాధనం యోగ నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మార్చుకోవాలని యోగా చేయడం ద్వారా ఆయుష్ ను పెంచుకోవచ్చని నిత్యజీవితంలో ఉపయోగాలు ప్రజలందరూ అలవాటు చేసుకోవాలని యోగ ద్వారా అనేకమైన ఉపయోగాలు ఉన్నాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్ పేట డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, చిలుక నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, సర్మోట్ స్కూల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.




# ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ హామీని అమలు చేయాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ డిమాండ్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 21:

లక్ష్మీపురం లో జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని డిసెంబర్ 9 నాటికే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం వచ్చిఆరు నెలలు గడుస్తున్న అమలు చేయకపోవడం రుణమాఫీకి రేషన్ కార్డు వివిధ రకాల ఆధారాలు కావాలని కండిషన్స్ పెట్టడం సరైన విధానం కాదని ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ఇస్తానన్న నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని చదువుకుంటున్న విద్యార్థులకు ఎలక్ట్రికల్ స్కూటీలు ఇవ్వాలని మహిళలకు 2500 రూపాయలు తక్షణమే ఇవ్వాలని మహిళలు ప్రయాణించడానికి అదనపు బస్సుల సంఖ్య పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని పంటలకు మాత్రమే మద్దతు ధర ప్రకటించింది అవి కూడా నామమాత్రంగా ఉన్నాయని అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం విత్తనం వ్యవస్థ అంతా కార్పొరేట్ కంపెనీల కబంధహస్తాలలో ఉన్నదని వ్యవసాయ రంగం రోజురోజుకు దిగజారి పోతుందని విత్తనం దగ్గర నుండి పంట అమ్మే వరకు దళారులు కంపెనీల చేతుల్లో రైతుల చితికి పోతున్నారని అన్నారు దీనికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల చట్టాలు విధానాలు తీసుకురావటమే కారణం ఈ కార్యక్రమంలోమండల నాయకులు బెజవాడ రోశయ్య పెద్దప్రోలు వెంకటేశ్వర్లు ఎం రామారావు పి రవి జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.



# చెంచు మహిళపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- నిర్భయ కేసు చట్టం నమోదు చేయాలని ఎస్పీకి చెంచు పెద్దలు వినతిపత్రం

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్) -చారకొండ వెంకటేష్, జూన్ 21:

ఆదివాసి చెంచు మహిళా కాట్రాజు ఈశ్వరమ్మపై దాడి చేసినటువంటి దుండగులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని జిల్లా చెంచు సేవా సంఘం నాయకులు నిమ్మల శ్రీనివాసులు, బల్మూరు రామస్వామిలతో మరి కొంతమంది జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేయడం జరిగిందని వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొల్లాపూర్ తాలూకా మన చింతలపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి చెంచు మహిళా కాట్రాజు ఈశ్వరమ్మ పై దాడి చేసినటువంటి దుండగుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆ బాధ్యత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండలుగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందు, బర్ణాల మల్లయ్య, ఐలేని వెంకట్, స్వామి, లింగం, పరమేష్ లు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

### నివాళులర్పించిన బీసీ జేఏసీ కో-కన్వీనర్ దాస రాజు జయరాజు

మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 21: ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా, మిర్యాలగూడ పట్టణంలో అమరవీరుల స్థూపం దగ్గర బీ.సీ సంఘ జే.ఏ.సీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ వర్ధంతిని నిర్వహించారు. మరియు పలువురు నాయకులు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాస్, దువ్వ చంద్రశేఖర్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు దాస్యం యాదగిరి, బీ.సీ సంఘం నాయకులు తిరుపతయ్య, బి.సి తదితరులు పాల్గొన్నారు.



# ఆటో కార్మికులకు 50పర్సెంట్ సబ్సిడీ ఇవ్వాలి

- రెడ్కో కార్పొరేషన్ ద్వారా జాతీయ బ్యాంకులు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలి
- వాయు కాలుష్యాన్ని నియంత్రించాలి
- టిఏటియు రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

తెలంగాణ లో అమలు చేయనున్న స్కేలబుల్ మోడల్ పై మేధో మదనములో పాల్గొని మాట్లాడుతున్న టీఏటియు రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసీ సంస్థ తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఒప్పందం ప్రకారం డీజిల్, పెట్రోలు, సిఎన్జి గ్యాస్, ఎల్పిజి గ్యాస్, ఆటోలకు 50% సబ్సిడీతో ఎలక్ట్రికల్ బ్యాటరీలు అమర్చాలి అలాగే వాయు కాలుష్య హైదరాబాద్ గా చేయాలి రెడ్కో కార్పొరేషన్ ద్వారా జాతీయ బ్యాంకులు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని వేముల మారయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారి జై రంజన్, హైదరాబాద్ కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,జూన్ 21:

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో వాక పవన్ కుమార్ శ్రీమతి హారిక సహకారంతో పండ్లు స్వీట్లు మరియు మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హారిణ భోజనం అందజేసిన వాక పవన్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మధిర రెస్క్యూ టీం

ఆదరణ సేవ ఫౌండేషన్

9963115303 నిస్సి